మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 3-09-2025 | సంపుటి : 14 | సంచిక :88 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 3-09-2025 | Volume :14 | Issue:88 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్



**నమస్తే హైదరాబాద్ :** బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. సుదీర్ఘ చర్చల తర్వాత నేతలు, కార్యకర్తల అభీష్టం మేరకు ఈ నిర్ణయం తీసుకుంది పార్టీ. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదలయింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు హైకమాండ్ ఆరోపించింది. ఈ క్రమంలో అధ్యక్షుడి అదేశాల మేరకు తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.
బీఆర్ఎస్ లీగల్ అడ్వొకేట్ హెూదాలో కవిత లిక్కర్ కేసును వాదించిన సోమభరత్, ఇప్పుడు ప్రధాన కార్యదర్శి హెూదాలో ఆమెపై వేటువేస్తూ జారీచేసిన లేఖపై సంతకం చేశారు."ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు" అని పార్టీ విడుదల చేసిన లేఖలో పేర్కొంది.

# సుంకాలతో మనల్ని ఆపలేరు



**నమస్తే హైదరాబాద్ :** ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో "ఆర్థిక స్వార్థ ప్రయోజనాల వల్ల కలిగే సవాళ్లు" ఉన్నప్పటికీ భారతదేశ %+ణూ% 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని ప్రధాని మోదీ అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ వస్తువులపై విధించిన సుంకాలను ఆయన విమర్శించారు. చైనా, జపాన్ పర్యటన ముగించుకున్న ఒక రోజు తర్వాత ఢిల్లీలో జరిగిన సెమికాన్ ఇండియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ప్రతి అంచనాను అధిగమించిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే ఆందోళనలు, సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ భారతదేశం 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని అని ప్రధాని పేర్కొన్నారు. భారతదేశ స్థూల దేశీయోత్పత్తి 6.5 శాతం అంచనాతో పోలిస్తే 7.8 శాతం పెరిగింది. గత సంవత్సరం ఇదే సమయంలో కంటే ఈ సంఖ్య 1.3 శాతం పాయింట్లు ఎక్కువ. గత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో %+ణూ% 6.5 శాతం వృద్ధి చెందింది, 2025-2026లో అదే మూడు నెలల కాలంలో వృద్ధి ఐదు త్రైమాసికాలలో అత్యంత వేగవంతమైన పెరుగుదలను సూచిస్తుంది. మునుపటి అత్యధిక %+ణూ% వృద్ధి 2024 జనవరి-మార్చి త్రైమాసికంలో 8.4 శాతంగా ఉంది. తయారీ, సేవలు, వ్యవసాయం, నిర్మాణం వంటి అన్ని రంగాలలో ఈ వృద్ధి కనిపిస్తుంది అని ప్రధాని మోదీ అన్నారు. భారత్‌పై ట్రంప్ చేస్తున్న "చనిపోయిన ఆర్థిక వ్యవస్థ" అనే విమర్శను ప్రతిఘటిస్తూ ఈ వృద్ధి పథం భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వేగంగా అభివృద్ధి చెందడానికి ముందుకు నడిపిస్తోందని ఆయన అన్నారు.భారత్‌పై సుంకాలు గత నెలలో భారత్‌పై 25 శాతం సుంకం, రష్యన్ చమురు కొనుగోలు చేసినందుకు అదనంగా 25 శాతం సుంకాన్ని అమెరికా విధించింది. జనవరిలో తిరిగి అధికారంలోకి వచ్చిన ట్రంప్, రష్యన్ చమురు కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై మాస్కో, ప్రాణాంతక దాడులకు భారత్ ఆజ్యం పోస్తోందని ఆరోపించారు.

# ఉచిత కరెంట్ అంటే.. వైఎస్ పేరు గుర్తుకు వస్తుంది..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: రైతులకు వ్యవసాయం దండగ కాదు పండుగ అనే విధంగా దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పని చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందే అన్నట్లుగా వైఎస్ ప్రభావితం చేశారని తెలిపారు. ఉచిత విద్యుత్‌పైన తొలి సంతకం చేయడంతో పాటు రైతుల విద్యుత్ బకాయిలను, వారిపైన పెట్టిన కేసులను ఆయన రద్దు చేశారని గుర్తు చేశారు. ఉచిత కరెంట్ అంటేనే వైఎస్ పేరు గుర్తుకు వస్తుందని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సీఎం పాల్గొని మీడియాతో మాట్లాడారు.. చదువుకునే రోజుల నుంచి మరణం వరకు వైఎస్‌కి కేవీపీ రామచంద్ర రావు తోడు నీడగా నిలబడ్డారని గుర్తు చేశారు.వైఎస్‌కి తోడుగా కేవీపీ...
సమకాలీన రాజకీయాల్లో కొందరు అధికారం ఉన్నపుడు మిత్రులుగా వస్తారు.. అధికారం పోయాక మాయం అవుతారని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. కానీ కేవీపీ రామచంద్ర రావు అలా కాదని, చివరి వరకు వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తోడుగా నిలబడిన ఒకే ఒక్క మనిషి కేవీపీ అని పేర్కొన్నారు. కేవీపీ రామచంద్ర రావు లాగా ఉంటానని కొంతమంది తన దగ్గరకి వస్తున్నారని తెలిపారు. తప్పులను తన ఖాతాలో, మంచిని వైఎస్ ఖాతాలో కేవీపీ వేసే వారని చెప్పుకొచ్చారు. సర్వం త్యాగం చేయగల గుణం, సమస్యలను ఎదురుకునే శక్తి కేవీపీ సొంతమని కితాబిచ్చారు. రూ.2 రూపాయలకు కిలో బియ్యాన్ని రూపాయికే ఇచ్చారని స్పష్టం చేశారు. ఆయన ముందు చూపుతో తీసుకున్న నిర్ణయాల వల్లే.. ఫీజు రీయంబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ వంటి పథకాలను ఎవరు అధికారంలోకి వచ్చినా కొనసాగిస్తున్నారని నొక్కిచెప్పారు.రుణ విముక్తి కల్పించాం..
తెలంగాణలో 3.10 కోట్ల మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇందులో కూడా వైఎస్ స్ఫూర్తి ఉందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 3 నెలలోనే 2 లక్షల రైతులకు రుణమాఫీ చేసామని వివరించారు. రూ. 20,617 కోట్ల రుణమాఫీ చేసి రైతులకు రుణ విముక్తి కల్పించామని స్పష్టం చేశారు. వరి వేస్తే ఉరే అని గత సీఎం అంటే.. మేం వరి వేస్తే రూ.500 రూపాయల బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు. వరిని చివరి గింజ వరకు కొన్నామని పేర్కొన్నారు.
రాహుల్‌ను ప్రధాని చేయడమే లక్ష్యం..

2 లో

## మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆర్ఎస్ కూలింది..



**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీ: మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఅరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. కాగ్ కూడా అవినీతి జరిగింది, లోపాలు ఉన్నాయాని చెప్పిందని స్పష్టం చేశారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర

2 లో


## రోడ్డు ప్రమాదం.. విద్యార్థులు మృతి





2 లో

## కవిత సంచలన నిర్ణయం..!



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 1:

2 లో

## హైదరాబాద్ గణేష్ నిమజ్జనానికి అమిత్ షా..

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 2: భాగ్యనగరంలో సెప్టెంబర్ 6న జరిగే గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ముఖ్య అతిథిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాబోతున్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు అమిత్ షా హైదరాబాద్ పర్యటనకు వస్తున్నారు. సెప్టెంబర్ 6 ఉదయం 11 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ లో అమిత్ షా దిగనున్నారు. ఉదయం 11.30 గంటల నుంచి 12.30 వరకు %×ుజ% కాకతీయలో బీజేపీ ముఖ్యనేతలతో సమావేశమవుతారు.



అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు చార్మినార్ దగ్గర వినాయక నిమజ్జన శోభాయాత్రలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3.30కి ఎంజే మార్కెట్ దగ్గర

2 లో

# ఉచిత కరెంట్ అంటే.. వైఎస్ పేరు గుర్తుకు వస్తుంది..

రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం కోసం ప్రణాళికలు తయారు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో కరవు, వలసలను నివారించడం కోసం గోదావరి జలాలను తీసుకు రావడానికి వైఎస్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టారని గుర్తు చేశారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం ఎస్ఎల్బీసీని వైఎస్ ఏర్పాటు చేశారు. 30 కిలోమీటర్ల సొరంగం తవ్విన తర్వాత పనులు ఆపేశారని ఆయన పేర్కొన్నారు. ఎస్ఎల్బీసీని తమ ప్రభుత్వం పూర్తిచేసి రైతుల కలను నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన జీవిత ఆశయం రాహుల్ గాంధీని ప్రధాని చేయడమేనని వైఎస్ గతంలో ప్రకటించారని చెప్పుకొచ్చారు. తాను, వైఎస్ షర్మిల రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం అవిశ్రాంతంగా పనిచేస్తామని వివరించారు. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు.. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెంబ్లీలో బడ్జెట్‌పైన ప్రభుత్వాన్ని నిలదీశానని సీఎం చెప్పారు. అధికారంలో ఉన్నపుడు అహంకారం లేకుండా ఆలోచనతో ప్రతిపక్షాలకు వైఎస్ సమాధానం చెప్పేవారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

# మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆర్ఎస్ కూలింది..

ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి ఆనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు.

ఇరువురు తెలంగాణ ఆస్తులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బలిపశువును చేసారని కవిత అంటున్నారు, అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# రోడ్డు ప్రమాదం.. విద్యార్థులు మృతి

లండన్, సెప్టెంబర్ 02: బ్రిటన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు మరణించారు. మరో ఏడుగురు గాయపడ్డారు. వారిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. సోమవారం ఎసెక్స్ నగరంలో ఈ ప్రమాదం జరిగింది. వినాయక చవితి పండగ నేపథ్యంలో గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేసి వీరంతా తిరిగి వస్తుండగా రెండు కార్లు ఢీకున్నాయి. దీంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. మృతులను గుర్తించామన్నారు. మృతులు.. నాదర్‌గుల్ వాసి తర్రె చైతన్య (23), బోడుప్పల్‌కు చెందిన రాపోలు రిషితేజా (21) అని వివరించారు.

ఇక ఈ ప్రమాదంలో గాయపడిన గౌతమ్ రావుల, నూతన్ తాటికాయలలు పరిస్థితి విషమంగా ఉందన్నారు. ఈ ప్రమాదానికి కారణమైన కార్లను డ్రైవ్ చేస్తున్న.. గోపిచంద్ బి, మనోహర్ ఎస్‌లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని పోలీసులు చెప్పారు. మరోవైపు ఈ ఇద్దరు విద్యార్థుల మృతితో ఆయా కుటుంబాల్లో విషాద ఛాయలు అలముకొన్నాయి. వీరి మృతదేహాలను సాధ్యమైనంత త్వరగా స్వస్థలాలకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని ఆయా కుటుంబ సభ్యులు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశాయి.బిటెక్ పూర్తి చేసిన చైతన్య.. మాస్టర్ డిగ్రీ చేసేందుకు ఎనిమిది నెలల క్రితం లండన్ వచ్చాడని చెప్పారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే అతడు అక్కడికక్కడే మృతి చెందారన్నారు. అయితే రిషి తేజా మాత్రం తీవ్ర గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని చెప్పారు. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు రాయల్ లండన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు.


# కవిత సంచలన నిర్ణయం..!

బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత మరో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని భావిస్తున్నట్లు సమాచారం అందుతోంది. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని భావిస్తున్నారట. త్వరలో కవిత కొత్త పార్టీని ప్రకటిస్తారని కూడా ఆమె అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మీడియా ముందుకు వస్తారని.. మీడియా ముఖంగానే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని ఆమె అనుచరులు చెబుతున్నారు.ఇటీవలి కాలంలో కవిత ప్రవర్తనా తీరు పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉ ఒదంటూ బీఆర్ఎస్ అధిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేసింది బీఆర్ఎస్ అధిష్టానం. అయితే, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో కవిత.. తన ముఖ్య అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవిపై బీఆర్ఎస్ ఫిర్యాదు చేయకముందే ఆ పదవికి కూడా రాజీనామా చేయాలని కవిత భావిస్తున్నారు. ఈ విధంగా బీఆర్ఎస్ పార్టీతో పూర్తిగా తెగదెంపులు చేసుకోవాలనే యోచనలో కవిత ఉన్నారని ఆమె అనుచరులు చెబుతున్నారు.

త్వరలో కొత్త పార్టీ..?

లిక్కర్ స్కామ్ కేసులో జైలు నుంచి బయటకు వచ్చినప్పటి నుంచి పార్టీ లైన్ దాటి అడుగులు వేస్తూ వస్తున్న కల్వకుంట్ల కవిత.. త్వరలోనే కొత్త పార్టీ పెట్టాలని నిర్ణయం తీసుకున్నారట. ఇప్పటికే జాగృతిని బలోపేతం చేస్తూ వచ్చిన కవిత.. అదే పేరుతో గానీ.. మరో పేరుతో గానీ కొత్త పార్టీ పెట్టాలని భావిస్తున్నారట. కొత్త పార్టీ ఏర్పాటుకు సంబంధించి సన్నాహాలు కూడా ప్రారంభించారని సమాచారం. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ ప్రకటన రావడంతో.. కొత్త పార్టీ వ్యవహారంలో కవిత మరింత స్పీడ్ పెంచనున్నట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్ గణేష్ నిమజ్జనానికి అమిత్ షా..



నిమజ్జన శోభాయాత్రలో పాల్గొని ఆయన ప్రసంగిస్తారు. చార్మినార్ దగ్గర కూడా అమిత్ షా ప్రసంగించే అవకాశం ఉంది.శోభాయాత్ర జరిగే మార్గాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. అయితే, అమిత్ షా పర్యటన ఖరారు కావడంతో మరిన్ని ఆంక్షలు విధించే అవకాశాలున్నాయి. నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భాగ్యనగరంలో సెప్టెంబర్ 6న జరిగే గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాబోతున్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు అమిత్ షా హైదరాబాద్ పర్యటనకు వస్తున్నారు.

# విగ్రహాల నిర్వాహకులతో మీటింగ్ నిర్వహించిన సి ఐ బాల స్వామి





**ఘట్కేసర్ సెప్టెంబర్ 2 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఉన్న పోలీస్ స్టేషన్లో గణేష్ విగ్రహాల నిర్వాహకులతో , ఇన్స్పెక్టర్, డీ ఐ, ఎస్ ఐ లతో మీటింగ్ నిర్వహించిన ఎస్ హెచ్ ఓ బాల స్వామి. బాల స్వామి మాట్లాడుతూ నిమజ్జనంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుగానే నిమర్జనం రూట్ని పరిశీలించి ఏదైనా అడ్డంకులు ఉంటే తెలియజేయాలని అన్నారు. డీజే లకు ప్యాడ్ బ్యాండ్ లకు అనుమతి లేదని, ఒకవేళ మీరు అడ్వాన్స్ ఇచ్చి ఉంటే వాపస్ తీసుకోవాలని, వాపస్ తీసుకోవడంలో ఏమైనా ఇబ్బంది కలిగితే తమను ఆశ్రయించాలని అని అన్నారు. అదిలాబాద్ చెరువు నందు క్రేన్లు ఏర్పాటు చేశారు కనుక ప్రతి ఒక్కరు అక్కడే నిమజ్జనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఐ శ్రీనివాస్, ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, శేఖర్, రాఘవేందర్, హీన, నిర్వాహకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను బద్నం చేసేందుకే కాలేశ్వరం పై తప్పుడు ప్రచారం

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**బిఆర్ఎస్ అంటేనే కాంగ్రెస్ బిజెపిలకు హడలెత్తించే పార్టీ**

**తెలంగాణ నది జలాలను పక్క రాష్ట్రాలకు రేవంత్ రెడ్డి తరలించే ప్రయత్నం చేస్తున్నాడు**

**సిబిఐ కి కాలేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసే వేయడమే**

**సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి..**

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**






**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు. మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై నిరసనగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి ఆధ్వర్యంలో. భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ధర్నా రాస్తారోకో కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.సీఎం డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ ను బద్నం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాలేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోనివి సృష్టించి కమిషన్ల పేరట కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేద్దామని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు . ఎన్ని ప్రయత్నాలు చేసినా తెలంగాణ ప్రజలు నుంచి కేసీఆర్ ను దూరం చేయడం ఎవరి తరం కాదని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత కేసిఆర్ ది అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం రైతులకు యూరియా ఇవ్వడం కూడా సాధ్యం కావడం లేదని విమర్శించారు. 60 ఏళ్ల ఉమ్మడి రాష్ట్ర పాలనలో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యంగా రైతులు రైతు కూలీలు పడ్డ బాధలు వర్ణ నాతీతమనీ చెప్పారు. స్వరాష్ట్ర సాధన తర్వాత నాటి సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తీసుకురావడంతో భారతదేశానికి తెలంగాణ అన్నపూర్ణగా మారిందన్నారు. ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆయన కాలేశ్వరం నిర్మాణం కోసం కేసీఆర్ రేయింబవళ్లు శ్రమించి రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు . కాంగ్రెస్ పార్టీ కాలేశ్వరం పైన కుట్ర చేస్తున్నది. తెలంగాణ వరప్రదాయాని కాలేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నది జలాలను ఆంధ్రకు తరలించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. కాంగ్రెస్ బిజెపి కలిసి చేస్తున్న ఈ కుట్రలను మనం ఎదుర్కోవాలి. ఇది కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు తెలంగాణ నది జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి. కాలేశ్వరాన్ని ఎండబెట్టి ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నది. సిబిఐ కి కాలేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసివేయడమే. ఒక్క రోజులోనే మాట ఎందుకు మార్చాడు. దీన్ని వెనక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలి. ఇది కచ్చితంగా కాంగ్రెస్ బిజెపి ఆడుతున్న నాటకం కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చిన లేదా ఏ ఏజెన్సీకి ఇచ్చిన భయపడలేదు మాజీ మంత్రి ఎర్రబెల్లి. కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రను ఎదుర్కొంటాం బెదిరింపులు కేసులు ఏ పార్టీకి కొత్త కాదు . తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాడాలైనా త్యాగాలకైనా చేస్తాం. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. వారితో పాటు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్. మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కూతాటినరసింహులు, మండల యూత్ అధ్యక్షుడు బానోతునవినాయక్, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ కార్యదర్శిలు,మండల నాయకులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మాజీ గ్రామ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డ్ నెంబర్లు,ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకున్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ ,తార నగర్, తుల్జా భవాని దేవాలయంలో,హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గంగారం, రామకృష్ణ నగర్, సాయి కృప అపార్ట్మెంట్ ,సాయి నగర్ కాలనీలలో,మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ,చందానగర్ డివిజన్ లలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో గణనాథులను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మంగళవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,మారబోయిన రాజు యాదవ్ లతో కలిసి గణనాథులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గణనాథుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకునట్టు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు ,భక్తులు, కాలనీ అసోసియేషన్



సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు అపరబహిరధుడికి ఘన నివాళులు.!!

**నమస్తే హైదరాబాద్,** మండల కేంద్రమైన పెద్దవడుగూరు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి వైయస్సార్ సిపీ నాయకులు ఎద్దుల శరభారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం తోపాటు పూలాభిషేకంచేసి గజ మాలలు వేసి16వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఎద్దుల శరభారెడ్డి మాట్లాడుతూ తను విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీ నుండి వైద్యంలో డిగ్రీ పొంది పులివెందులలో పేద బడుగు బలహీన వర్గాలకు ఒక్క రూపాయితో వైద్యం చేశాడు. ఆయన గ్రామీణ ప్రాంతాల లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను అవసరాలను అడిగి తెలుసుకునేవారు. 2004 నుంచి 209 వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందించారని, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించారు. ఆరోగ్య భీమా అందించాడు. వ్యవసాయ రంగాన్ని మెరుగుపరచడానికి రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్,జలయజ్ఞం పేరుతో నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించారు. నిరుపేద కుటుంబీకుల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఫీజు రియంబర్స్ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించాలని, లబ్ధి పొందిన వారందరూ ఈనాడు ఇంజనీర్లు డాక్టర్లు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డారని, పేదల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడన్నారు.



# త్వరలో ఐటీ కారిడార్‌లో 275 ఎలక్ట్రిక్ బస్సులు : ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు తెలంగాణ ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది. హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో ప్రజా రవాణా సేవలను మరింతగా విస్తరిస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఐటీ కారిడార్ లో ప్రస్తుతం 200 ఎలక్ట్రిక్ బస్సులు సేవలందిస్తుండగా, త్వరలోనే మరో 275 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ), అసోసియేటేడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా(అసోచామ్), తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్(టీఎఫ్ఎంసీ) సంయుక్తంగా ఐటీ కారిడార్‌లో మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనపై సాఫ్‌వేర్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాయి. హైదరాబాద్ హైటెక్ సిటీలోని టెక్ మహీంద్ర క్యాంపస్‌లో ఈ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో వీసీ సజ్జనార్ మాట్లాడుతూ... ఐటీ కారిడార్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల రవాణా అవసరాలకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగులకు క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఐటీ కంపెనీలకు అద్దెకు బస్సులను ఇచ్చే సదుపాయాన్ని కల్పించామని వెల్లడించారు. ఎలక్ట్రిక్ బస్సులతో పాటు మెట్రో డీలక్స్ బస్సులను అద్దెకు ఇస్తున్నామని, ఐటీ సంస్థలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఐటీ కారిడార్‌లో అందిస్తోన్న రవాణా సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించారు. ఐటీ కారిడార్‌లో మెరుగైన రవాణా సేవల కోసం పలు ఐటీ సంస్థల ప్రతినిధులు సలహాలు, సూచనలు ఇవ్వగా.. వాటిని పరిగణలోకి తీసుకుంటామని ఆర్టీసీ ఉన్నతాధికారులు వారికి హామీ ఇచ్చారు.

# స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సూచించారు ,మంగళవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు వచ్చే నెలలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో గెలిపించేందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాపతినిధులు అందరూ సమన్వయంతో పనిచేసే తుంగతుర్తి గడ్డమీద మూడు రంగుల జెండాను ఎగరవేయాలని ఆయన కోరారు గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ప్రాతినిధ్యం వహించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి కేవలం సొంత స్వలాభం కోసం ఇసుక దందా భూమాపియా ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని అని చెప్పారు వారు చేసిన పనులే వారిని ప్రజలు ఎన్నికల్లో బొంద పెట్టారని అని చెప్పారు తాను శాసనసభ్యుగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గం లో ప్రశాంతతతో పాటు సుమారు వందలాది కోట్ల రూపాయలతో సిసి రోడ్లు రోడ్లు పాఠశాల భవనాలు మంచినీటి ట్యాంకులు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద ఎన్నో పథకాలను ప్రారంభించి శంకుస్థాపన చేశానని చెప్పారు ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించి ఎన్నికల్లో గెలుపు కోసం పనిచేయాలని కోరారు ఎన్నికల్లో సోషల్ మీడియా కోఆర్డినేటర్లు విస్తృతంగా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నాయకత్వం లోని ప్రజాపాలన ప్రభుత్వం రాష్ట్రంతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కే దక్కిందని అని చెప్పారు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ లతో పాటు అదనంగా ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన చెప్పారు జిల్లా మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నానని ఆయన చెప్పారు సమావేశంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ జిల్లా నాయకులుసంకేపల్లి కొండల్ రెడ్డి, మూల రవీందర్ రెడ్డి పేరాల వీరేష్ సుంకరి జనార్ధన్ ప్రేమ్ ప్రసాద్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబెడ్కర్ అభి షేక్ రెడ్డి ఎర్ర యాదగిరి శాగంటి రాములు తుంగతుర్తి మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య, వేణు రావు బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కాలేశ్వరం పై ఒక డ్రామా చేస్తుంది

## బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్ పార్టీకి లేదు




**దేవరుప్పుల , సెప్టెంబర్ 2( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి జిల్లా బీఆర్ఎస్ పార్టీ పల్ల సుందర్ రాంరెడ్డి తో కలిసి ప్రధాన చౌరస్తాలో భారీ ఎత్తున ధర్నాలో పాల్గొనేందుకు బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూ సోషల్ మీడియా వారియర్స్ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేకంగా విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొన్నందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. వారితో పాటు మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవినాయక్, పానుగంటి కృష్ణ, గుండె రమేష్, మధు, జగన్, భరత్, దయాకర్ మహేందర్ విజయ్, పాషా, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# 108 రకాల నైవేద్యాలతో ఆ గణనాధునికి ఘనంగా నైవేద్య సమర్పణ



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆరవ రోజు సందర్భంగా మహిళా భక్తులతో.108 రకాల నైవేద్యాలతో ఆ గణనాధునికి ఘనంగా నైవేద్య సమర్పణ ఈరోజు ప్రసాదం నైవేద్యంగా పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపాక సోమేష్ గజ్జి ఉపేందర్ తిప్పిరి శెట్టి లక్ష్మణ్ గబ్బెట సంపత్ కుమార్ బుక్క శ్రీనివాస్ మూల వెంకటరెడ్డి జైన్ వీరప్రసాద్ దిడిగం శ్రీధర్ మరియు మహిళా భక్తులు పాల్గొనడం జరిగింది

# రిజర్వేషన్లపై విధించిన 50% సీలింగ్ ను ఎత్తివేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)** తిరుమలగిరి మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తిరుమలగిరి పట్టణంలోని మంగళవారం నాడు స్థానిక పూలే- అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబాపూలే- అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రభుత్వానికి బీసీ కులాలు ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా కుల గణన, తో పాటు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని, రాష్ట్రవ్యాప్తమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వాలను కదిలించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల దేశంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనాభా లెక్కల్లో కులగణన చేస్తామని ప్రకటించడం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులగనణ చేసి 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పించే బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టే విధంగా బీసీ సంఘాలు, కుల సంఘాలు కృషిచేసినాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినటువంటి బిల్లును గవర్నర్ ఆమోదం తెలియజేసి బీసీ సమాజానికి న్యాయం చేస్తారని వారిపై విశ్వాసం ఉందని అన్నారు. దాదాపు కొన్ని దశాబ్దాలుగా బీసీలు వివిధ రంగాలలో అవకాశాలు లేకపోవడం వల్ల ఓట్లకే పరిమితం కావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ ఈ రిజర్వేషన్లను ఆమోదం తెలిపితే బీసీ లోని అన్ని కులాలు అన్ని రంగాలలో అవకాశాలు పొందే విధంగా ఉంటారని అన్నారు. ఈ బిల్లు కు సహకరించినటువంటి కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, సిపిఐ పార్టీలకు వారు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బిల్లులను ఎవరైనా రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టుకెళ్లిన, వ్యతిరేకించిన, వారు బీసీ ద్రోహులుగా చూడబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు వంగరి బ్రహ్మం, తుమ్మా చంద్రమౌళి, కడెం లింగయ్య ఎల్లెంల యాదగిరి, చేను శ్రీనివాస్, పసునూరి శ్రీనివాస్, పులిమామిడి సోమయ్య, పులిమామిడి బిక్షం, ఈశ్వర చారి, చింతకింది సోమనారాయణ, గూడూరు వెంకన్న, ముద్దంగుల యాదగిరి, సుంకరి కిరణ్, పులిమాటి వెంకన్న, వంగరి సోమకృష్ణ, రూపాని వెంకన్న, పోదిల కృష్ణ, ముద్దంగుల రాజు, రాపని రమేష్, సంపంగి పరశురామ్, ముద్దంగుల రాములు, వంగరి కిషన్, వెంగలి మధు, మద్దూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కోఆర్డినేటర్ను సత్కరించిన రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యుడు సుధీర్ రెడ్డి





**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపల్ మండలంలో యూత్ కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నియమితులైన కొంపెల్లి సాయి గౌడ్ నీ మంగళవారం రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యుడు సుధీర్ రెడ్డి సత్కరిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు చేరుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సోషల్ మీడియా కోఆర్డినేటర్లను కోరారు. తిరుమలగిరిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నియోజకవర్గంలోని కుడ చయాలి .ఈ కార్యక్రమానికీ హాజరై అయినా ఆనంద్ స్వామి రాకేష్ గౌడ్ మనోజ్ సిద్దు బన్నీ సాయి రామ్ పాల్గొన్నారు.

# కోటి లింగాల కాలనీలో అన్నదానం



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మునిసిపాలిటీ పరిధిలో 3వ వార్డ్ కోటిలింగాల కాలనీ లో హనుమాన్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక పూజా కార్యక్రమం లో పాల్గొన్న తిరుమలగిరి మాజీ ఎం పి పి కొమ్మినేని సతీష్ కుమార్ మరియు శీలా మల్లేష్ఏనుగుల శ్రీనివాస్, ఏనుగుల పరశురాములు, నాగరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన ప్రాంతాలను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

**(నమస్తే హైదరాబాద్ ):** ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం రోజున జరుగనున్న వినాయక నిమ్మజనం కోసం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఏర్పాట్లను కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి ,స్థానిక సిఐ ప్రవీణ్ కుమార్ , పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ,మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ పరిశీలించారు..

నిమ్మజనమం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్, క్రేన్ ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ అధికారులకు తెలియజేశారు.

వారివెంట ఎస్.ఐ నర్సింగరావు ,కారోబర్ మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## తనకల్లు లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు



**నమస్తే హైదరాబాద్ :** తనకల్లు మండల కేంద్రం నందు మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు దేశాయి భక్తవత్సల రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, శివరాం రెడ్డి, నరసింహారెడ్డి, చంద్రమోహన, నారాయణరెడ్డి, కోటపల్లి డీలర్ ఎడం రెడ్డి, రమేష్ నాయక్, గొల్లవారి పల్లి రమణారెడ్డి, భయ్యా రెడ్డి, కొండకమర్ల ముస్తఫా,కరే నరేంద్రనాథ్, బండి సుబ్రహ్మణ్యం, సూర్యనారాయణ, ఎంపీటీసీ రమణ, పోరెడ్డి హరినాథ్ రెడ్డి, బిఎస్ఏ నిజాం, బి ఎస్ ఏ కులం, కుమ్మిద్ది విజయకుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ సమావేశంలో మండల కన్వీనర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల ప్రదాత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కట్టుబడి ఉన్నామని తెలిపారు,

## బాధిత కుటుంబానికి మరోసారి ఎల్ ఓ సీ కాపీనీ అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు..

### ఆపధకాలంలో మరోసారి అండగా నిలిచిన ఎమ్మెల్యేనాగరాజు కు కృతజ్ఞతలు తెలిపిన బస్కురి కళ్యాణి కుటుంబ సభ్యులు..

### రూ.2,50,000/-ల ఎల్ ఓ సీ కాపీనీ నేడు వారి కుటుంబసభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బస్కూరి కళ్యాణి న్యూరో సమస్యతో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నుంచి రూ.2,00,000 (రెండు లక్షల రూపాయలు) ఇటీవల కేటాయించి చికిత్స జరుగుతుండగా నేడు మరొక 2,50,000(రెండు లక్షల 50 వేల రూపాయల) విలువ గల ఎల్ఓసి కాపీ నీ వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం ఆమె భర్త బస్కూరి రాజేందర్ కు అందజేశారు....కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్యం విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు...నా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ కు వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు...ఈ సందర్బంగా బాధిత కుటుంబ సభ్యులు బస్కురి కళ్యాణి ఎమ్మెల్యే నాగరాజు కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.....ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు పోలపల్లి బుచ్చిరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు....

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్సై వేమన

**నమస్తే హైదరాబాద్ :** యూరియా ఎరువు మందుల అక్రమ నిల్వల నేపద్యంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలు మేరకు పొదిలి సీఐ టి వెంకటేశ్వర్లు సూచన మేరకు పొదిలి ఎస్ఐ వేమన ఆధ్వర్యంలో విశ్వనాధపురం ఆర్టీసీ డిపో ఎదురుగా పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్సై వేమన ఆయా షాపుల్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి దుకాణాల్లో యూరియా నిల్వలు ఉన్న లేక ప్రభుత్వ ధరలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు....

# ఉప్పల్ భగా యత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద లలిత సహస్ర నామ పారాయణం





**ఉప్పల్, సెప్టెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఘనంగా గణపతి నవరాత్రుల ఉత్సవాలు జరుగుతున్నాయి.గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద సోమవారం రాత్రి కాలనీ మహిళలతో లలితా సహస్రనామ పారాయణం కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం వినాయకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

పూజా కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. తదుపరి గణపతి మండపం వద్ద కాలనీవాసులు పిల్లల ఆటలు,పెద్దల భక్తి పాటలతో ఆనందంగా గడపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఉప్పల్ డివిజన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్ ):** గణేష్ నవ రాత్రుల సందర్బంగా ఉప్పల్ డివిజన్లో ఏర్పాటు చేసినా గణనాధుని దర్శించుకొని ప్రత్యేక ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూవిఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ఉప్పల్ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఉప్పల్ డివిజన్ లో కురుమ నగర్,ఉప్పల్ హిల్స్,లక్ష్మీనర్సింహ కాలనీ, న్యూ శాంతి నగర్ లో ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యక పూజలు నిర్వహించి రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.


# సంక్షేమ వారధి వైఎస్సార్ ఆయన బాటలో , వారసుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి-సయ్యద్ గౌస్ మోహిద్దీన్





**నమస్తే హైదరాబాద్ :**.మార్కాపురం పట్టణం..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో ఆయన కీర్తి ప్రతిష్టలు ఎప్పటికీ చిరస్మరణీయంగా ఉన్నాయని మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా రాంబాబు కొని ఆడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి, వర్ధంతి సందర్భంగా మార్కాపురం టౌన్ లో గడియార స్తంభం వద్ద మరియు జువి చెట్టు దగ్గర వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాల ఘనంగా, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ వారిధిగా మారి పేదలకు బాసటగా నిలిచారని కొనియాడారు. రాష్ట్రంలో మళ్లీ రాజన్న రాజ్యం తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త నాయకులు అందరూ కష్టపడి పనిచేయాలని కోరారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను కొనసాగించి ఆయన తనయుడిగా వైయస్ జగన్ ఆదర్శంగా నిలిచారని ఆయన కొనియాడ్డారు. వైయస్ కొడుకుగా వైయస్ జగన్ , ను ప్రజలు చూడటమే కాదు తండ్రి ఆశయాలను అమలు చేసిన తనయుడిగా తమ పార్టీ అధినేతను చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వైసీపీ హయాంలో అమలు చేసిన పథకాలను మరోసారి రాష్ట్ర ప్రజలు గుర్తుచేసుకొంటున్నారని, మళ్లీ జనంలోకి వెళ్లి మీరు బాసటగా ఉంటానని హామీ ఇస్తే ప్రజలకు అభయం దొరికినట్లు అవుతుందని వైయస్ జగన్ మోహన్ రెడ్డి తో సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారని ఈ సందర్భంగా తెలియజేశారు. కూటమి పాలనతో విసిగిన ప్రజలు మీ రాకకోసం ఎందురు చూస్తున్నారని జగన్ మోహన్ రెడ్డి తో గౌస్ మోహిద్దీన్ తెలిపారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.....

# వైయస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రమైన లింగసముద్రంలోతిరుమనశాస్త్రి కోట సమాధి వద్ద గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది తదుపరి పులిహోర, పెరుగన్నము పెట్టడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వర్ రెడ్డి, లింగసముద్రం మండల ఎంపీపీ పెన్నా కృష్ణయ్య,వైఎస్ఆర్సిపి జిల్లా ట్రెజరీ సెక్రటరీ నెంబరు పిచ్చపాటి తిరుపతిరెడ్డి, కందుకూరు నియోజకవర్గం టి యు సి అధ్యక్షులు మట్లే వేణు, తిమ్మారెడ్డి పాలెం ఎంపీటీసీ దగ్గు వెంకటేశ్వర్లు, ఎర్ర రెడ్డి పాలెం సర్పంచ్ డబ్బు కొట్టు మల్లికార్జున, మాలకొండరాయపాలెం సర్పంచ్ ఒంటెల శ్రీనివాసులు, గంగపాలెం సర్పంచ్ పేలపల్లి మహేష్, అన్ని బోయినపల్లి సత్యం ఏదోటి మాల్యాద్రి, ఉప సర్పంచ్ రంగా ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచి చీమల శ్రీను, మాచేపల్లి మాల్యాద్రి, మండల యువజన నాయకుడు వంకాయలపాటి వెంకటేశ్వర్లు వైసిపి నాయకులు కొండ్రెడ్డి మాల్యాద్రి రెడ్డి మట్లే మాల్యాద్రి గారపాటి మహేంద్ర బేర్ వెంకటేశ్వర్లు పల్లాల రామ్మూర్తి రెడ్డి పంగ రామకృష్ణ మైల కేశవరావు చెట్ల ఆనందరావు కొల్వ పల్లి శ్రీకాంత్ సూరం కొండారెడ్డి గుర్రం రామారావు కిలారి సంతోష్ పూరిమెట్ల శ్రీను మాటూరి సురేష సింగారెడ్డి మాల్యాద్రినలబోలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయడం జరిగినది

# వినాయకుడి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**నమస్తే హైదరాబాద్సెప్టెంబర్ 2, (ధర్మసాగర్:)** ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామంలో సహారా స్టార్ మేకర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక అన్న ప్రసాదం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ ప్రజలు మరి ముఖ్యంగా పెద్ద పెండ్యాల గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి



**ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్ )** ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం రోజున జరుగనున్న వినాయక నిమ్మజనం కోసం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఏర్పాట్లను కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి ,స్థానిక సిఐ ప్రవీణ్ కుమార్ , పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ,మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ గారు పరిశీలించారు

నిమ్మజనమం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్, క్రేన్ ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ అధికారులకు తెలియజేశారు.

వారివెంట ఎస్.ఐ నర్సింగరావు ,కారోబర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

౨ ఉప్పల్ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన మలిదశ ఉద్యమకారులు




**ఉప్పల్, సెప్టెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్ ):** తెలంగాణ మలిదశ ఉద్యమకారులుగా గుర్తించి సంబంధిత ఐడి కార్డులు మంజూరు చేయాలని మంగళవారం ఉప్పల్ ఎమ్మార్వో వాణి రెడ్డికి మలిదశ ఉద్యమకారులు వినతిపత్రం అందజేశారు. ఉద్యమకారులు సకినాల ప్రసాద్ నేత, కుర్ర కృష్ణ నాయక్, చిలకపాటి పవన్ కుమార్, దేశభక్తిని గోపీచందర్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకంలో భాగంగా 250 చదరపు గజాల ఇంటి స్థలం ప్రభుత్వం హామీ ఇచ్చిందని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాలలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ప్రాధాన్యత నివ్వాలని వారు ప్రభుత్వానికి విన్నవించారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో అర్తిమల్ల



# ఎన్ ఆర్ ఆర్ భవన్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**హనుమకొండ సెప్టెంబర్ 2 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ఎన్ఆర్ఆర్ భవన్లో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ మేయర్ శ్రీ ఎర్రబెల్లి స్వర్ణక్క ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న వేముల శ్రీనివాస్ చీకటి ఆనంద్ మామిడాల రాజు పాటు 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి ఆనాటి టిడిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూ ఒక దృఢమైన సంకల్పంతో కటోరమైన నిర్ణయం తీసుకున్నాడు ఆనాడు వైయస్సార్ అదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేసి రైతులు ప్రజలు ఉద్యోగస్తులు యువత విద్యార్థులు పడే బాధలను ఇంటింటికి వెళ్లి తెలుసుకున్నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004 మరియు 2009 కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో వచ్చిందంటే దాని కారణం కేవలం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పుకోవాల్సిందే వైయస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ 108 104 ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ గృహ కల్పన మహిళలకు పావలా వడ్డీతో రుణాలు విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ మైనార్టీలకు నాలుగు పర్సెంట్ రిజర్వేషన్ ఇంకేంటి వృద్ధులకు విద్యుత్తులకు వికలాంగులకు నెలనెలకు పెన్షన్



కార్యక్రమం మరియు రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత రాష్ట్రంలో అధికారంలో రాగానే మొట్టమొదటి సంతకం ఉచిత విద్యుత్ పై పెట్టిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చెప్పుకోవాలి ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అనుబంధ సంస్థలు తదితరులు పాల్గొన్నారు

# పీసీ ఘోష్ కమిషన్ తప్పుడు నివేదిక ను నిరసిస్తూ ఉప్పల్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా






**ఉప్పల్, సెప్టెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్ ):** కాళేశ్వరం ప్రాజెక్టు నివేదికను సమర్పించిన పీసీ ఘోష్ కమిషన్ తప్పుడు నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించిందని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిబిఐ అక్రమ కేసు ను అప్పగించడాన్ని నిరసిస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ రింగ్ రోడ్డు పై బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదిక తప్పుల తడకగా రూపొందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టారని, నివేదిక పై పూర్తిగా చర్చించకుండానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీబీఐ ఎంక్వైరీ కోరడం రాజకీయ కుట్రలో భాగమన్నారు. కావాలనే బీజేపీ, కాంగ్రెస్ ఏకమై బీఆర్ఎస్ పై పథకం ప్రకారం దాడి చేస్తున్నారని కాళేశ్వరం ప్రాజెక్టు పై నివేదిక రూపొందించిన పీసీ ఘోష్ కమీషన్ ఏకపక్షంగా వ్యవహరించారని అన్నారు.

కాంగ్రెస్ అంటేనే మోసమని, అసమర్థ పాలనలో కాళేశ్వరం పైన కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాళేశ్వరం అంటే 3 బ్యారేజ్ లు,

15 రిజర్వాయర్లు,21పంప్ హౌస్ లు,203 కిలోమీటర్ల సొరంగం,1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్,141 %టీఎంసీ% ల స్టోరేజ్

ఇంత పెద్ద ప్రాజెక్టు లో ఒక్క బ్యారేజీలోని 3పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్ట్ పోయినట్టా.? అని ఆయన ప్రశ్నించారు.కాలేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్ర కి తీసుకెళ్లే కుట్ర జరుగుతుందని, కాలేశ్వరాన్ని సిబిఐ కి అప్పజెప్పడం అంటే ఈ ప్రాజెక్టును ఎండబెట్టడమే అని అన్నారు.అక్కడేమో రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే -

ఇక్కడేమో రేవంత్ రెడ్డి సిబిఐ కి కాలేశ్వరం అప్పజెప్పడం అనేది ఒక పెద్ద నాటక వ్యవహారం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, చిలుక నగర్ కార్పొరేటర్ బన్నాల గీత, హెచ్ బి కాలనీ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, నాచారం కార్పొరేటర్ దేవేందర్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మేకల మధుసూదన్ రెడ్డి,సాయి జన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, మైపాల్ రెడ్డి, పిల్లి నాగరాజు, అన్య బాలకృష్ణ, జెట్టా కిషోర్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు లతోపాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్, చిలుకానగర్ డివిజన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ సెప్టెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్,చిలకనగర్ డివిజన్లో ఏర్పాటు చేసినా గణనాథుని దర్శించుకొని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. చిలుకానగర్ ,ఉప్పల్ డివిజన్ లో %బాజ% సెల్ నాయకులు లింగంపల్లి రామకృష్ణ నివాసం ఉప్పల్ శాంతి నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం,ఉప్పల్ సత్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్,కిషోర్,బుత్కూరి మదన్ గౌడ్ ఏర్పాటు చేసిన వినాయక మండపం లో,బీరపగడ్డ లో న్నారి నరేంద్ర,మహేందర్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో,ఉప్పల్ ఇందిరా నగర్ గౌతమ్ ఏర్పాటు చేసిన వినాయక మండపం, ఉప్పల్ ఇందిరా నగర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోవినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

# మడికొండలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన అభిమాన సంఘ అధ్యక్షులు . పల్లపు మధు

**కాజీపేట్ సెప్టెంబర్ 2 నమస్తే హైదరాబాద్** కాజీపేట మండలం మరికొండ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా హనుమకొండ జిల్లా అభిమాన సంఘ అధ్యక్షులు పల్లపు మధు ఆధ్వర్యంలో మడికొండ గ్రామంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాజీపేట మండల అధ్యక్షులు దాసరి వీరేష్ మరియు బోళ్ల శివకుమార్ మరియు కొట్టే కిరణ్ (ధర్మసాగర్) జానపట్ల రాము లక్ష్మణ్ ప్రశాంత్ భరత్ బాచి ఎలిషాల మహేష్ మూల నాగరాజు శేఖర్ పల్లపు రాజేష్ లక్క కృష్ణ ఆకుల శరత్ పాల్గొనడం జరిగింది.



# గణనాధుని పూజల్లో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు





**ఉప్పల్ , సెప్టెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ హెచ్ఎండిఏ లేఔట్ మేకల మధుసూదన్ రెడ్డి , ఓల్డ్ రామంతాపూర్ , హబ్సిగూడ గిరిజన బస్తి కిషన్ నాయక్, జే ఎస్ ఎన్ కాలనీ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల దగ్గర ప్రత్యేక పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి గారు , తవిడబోయిన గిరిబాబు రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, సుర్వి మురళి గౌడ్ గారు %ూ% బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, పబ్బోజు బిక్షపతి చారి విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కోటి 84 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, సెప్టెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో సుమారు 1 కోటి 84 లక్షల రూపాయలతో సీవరేజ్, స్టార్మ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో ప్రణాళిక బద్ధంగా దశలవారీగా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, సెప్టెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):**గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం లోని పలు డివిజన్లలో నిర్వహించిన అన్నదాన, నిమజ్జన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అందులో భాగంగా అన్నపూర్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,అచ్చుగొని దినేష్ గౌడ్ %ఴ% టీం,మల్లాపూర్ ఓల్డ్ విలేజ్,
దంతూరి సుమంత్ రాజ్ గౌడ్ %ఴ% టీం,భవాని నగర్ కాలనీ,మేకల శివ కుమార్ %ఴ% టీం,చండీయా నగర్,
సంఘాని వీర్రాజు %ఴ% టీం,నాగలక్ష్మి నగర్,
మల్లాపూర్ శివాజీ సోల్జర్స్,టిల్లు ముదిరాజ్ %ఴ% టీం,లక్ష్మి నగర్,చిరంజీవి లడ్డు %ఴ% టీం,ఓల్డ్ మీర్పేట్, కేఎల్ .రెడ్డి నగర్,గొంటి గాంధీ %ఴ% టీం,నాగలక్ష్మి నగర్,మీనా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్,బన్నీ ముదిరాజ్ %ఴ% టీం,నాగలక్ష్మి నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మట్టి గణపతికి మహా నివేదన 51 రకాల పిండి వంటలతో నైవేద్యం సమర్పణ

**కాజిపేట్ సెప్టెంబర్ 2 నమస్తే హైదరాబాద్** కాజీపేట మడికొండ నెహ్రూనగర్ లో శ్రీ వర సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ప్రథమ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టి గణపతి నెలకొల్పారు. నిత్యం స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహిస్తూ ఆరవ రోజు సోమవారం రాత్రి స్వామివారికి 51 రకాల పిండి వంటకాలతో నైవేద్యం తయారుచేసి మహానివేదన చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించి, లక్ష్మీ సహస్ర పారాయణం, మణిద్వీప వర్ణనల పారాయణాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పాక విజయలక్ష్మి, బుర్ర స్వప్న, తొడుపునూరి లక్ష్మి, లావణ్య, రాజేశ్వరి, రావికంటి వాసవి, చిర్ర శ్రీలత, దీప్తి, సబితా, పద్మ,



రజిత, క్యాటీ విజయలక్ష్మి, గీతాదేవి, ఆలకుంట సమ్మక్క, ప్రియాంక, రమ, కాలనీ కమిటీ సభ్యులు సారంగపాణి, రమేష్, రాకేష్, చిర్ర రమేష్ గౌడ్, రాజకుమార్, మోహన్, భక్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానం ప్రజలకు అవగాహన



**కాజీపేట సెప్టెంబర్ 2 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం %+ఔవీజ% తీసుకున్న 100 రోజుల కార్యక్రమంలో భాగంగా 63వ డివిజన్ లో కళాబృందం ద్వారా ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడమే ఎలా అలాగే మనం ఉండే పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేనియెడల దోమల కాటుకు గురై మలేరియా డైలీరియా డెంగ్యూ వంటి భయంకరమైన వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని మన ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి ప్రజలను కోరారు ఈ యొక్క కార్యక్రమంలో కళాబృందాలు సభ్యులు సానిటరీ ఇన్స్పెక్టర్ జవాన్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బర్లీ రైతుల ఖాతాల్లో నగదు జమ... ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు

రైతన్నలకు భరోసా సీఎం చంద్రబాబు

సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు




**నమస్తే హైదరాబాద్ :** సంక్షోభంలో చిక్కుకున్న నల్లబర్లీ పొగాకు రైతు కుటుంబాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు వెలుగులు నింపారని, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బర్లీ రైతులకు తొలి విడతగా రూ.22 కోట్లను నేరుగా కర్షకుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. బర్లీ రైతు శ్రేయస్సును కాంక్షించి, రైతులకు వెన్ను దున్నుగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి అచ్చెన్న కు, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతు పక్షపాతిగా రైతు కష్టాల్లో ఉన్న సమయంలో అనునిత్యం ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు బాసటగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి కొనియాడారు. పంట చేతికొచ్చాక పొగాకు కంపెనీలు కొనుగోలు చేయడంలో తాత్సారం చేసి ముఖం చాటేయడంతో రైతు కుటుంబాల్లో తీవ్ర అలజడి నెలకొందని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఆసమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును అడిగిందే తడువుగా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుందన్నారు. మనో వేదనతో కుంగిపోతున్న రైతుల్లో ప్రభుత్వ నిర్ణయంతో ఆనందం వెల్లి విరిసిందన్నారు. కూటమి ప్రభుత్వం దేశ చరిత్రలో ఎక్కడ ఎన్నడూ లేని విధంగా మార్క్‌ఫెడ్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బర్లీ కొనుగోలుకు శ్రీకారం చుట్టి రైతు చరిత్రను తిరగరాసిందన్నారు. బాపట్ల, ప్రకాశం, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 46 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి శరవేగంగా కొనుగోలు ప్రక్రియను చేపట్టిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అన్నదాతలకు కొండంత అండగా నిలిచి, ఆత్మస్థైర్యం కోల్పోకుండా నిలబెట్టేందుకు విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కిచ్చేందుకు బర్లీ రైతులకు నగదు విడుదల చేసి ఖాతాలో జమ చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతుల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనం అన్నారు. రైతు కుటుంబాల్లో ఆనందంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.




**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలంలోని పాటిబండ్ల గ్రామంలో జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాటిబండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు పల్నాడు జిల్లా తెదేపా పార్టీ ప్రధాన కార్యదర్శి , మరియు పెదకూరపాడు మండల పార్టీ మాజీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ , ఈ కార్యక్రమాన్ని ముత్యం పెదబాల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రి పవన్ కళ్యాణ్ కు కూటమినేతలకు కార్యకర్తలకు అభిమానులకు రమేష్ శుభాకాంక్షలు తెలిపారు ఎరువా బాలిరెడ్డి క్లస్టర్ ఇంచార్జి షేక్ అజిముల్లా గ్రామ నాయకులు పాటీ బండ్ల యాహూను మాజీ ఎంపీపీ పాటి బండ్ల శివయ్య పాటిబండ్ల రత్తయ్య మైనార్టీ నాయకులు సయ్యద్ సుభాని షేక్ మహబూబ్ పఠాన్ కరీముల్లా పాటిబండ్ల రాయప్ప నీసు రమేష్ పాటిబండ్ల రాజారత్నం వెంకటేశ్వర్లు భాగ్య రావు రాము బి మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జల బంధు కేసీఆర్ కృషి ప్రతీక – కాళేశ్వరం






**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రైతుల కన్నీళ్లు తుడిచేందుకే తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన భాగీరథ కృషి ఫలితమే కాళేశ్వరం ప్రాజెక్ట్ అని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు.

కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లుదొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి నాయకులతో కలిసి పాల్గొని నల్ల బ్యాడ్జ్ లు ధరించి రాస్తా రోఖో చేపట్టి బీడు భూముల్లో నీళ్లు పారించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దిన అపర భగీరదుడు కేసీఆర్ పై సీబీఐ కేసులా..? సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్ర పాలనలో 60 ఏళ్లపాటు తెలంగాణ రైతులు, రైతు కూలీలు పడిన బాధలు వర్ణనాతీతమని నేతలు గుర్తుచేశారు. స్వరాష్ట్రం వచ్చిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంలో చేసిన సంస్కరణలతో తెలంగాణ, దేశానికి అన్నపూర్ణగా నిలిచిందని తెలిపారు.

ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం కోసం కేసీఆర్ రేయింబవాళ్లు శ్రమించారని, దీని వలన లక్షలాది రైతులకు నీరు అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కేసీఆర్‌ను బద్నాం చేయడానికి కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్‌పై కాంగ్రెస్ కక్కుతున్న విషాన్ని తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారని, సరైన సమయంలో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, యాసారం శ్రీనివాస్, గడీల జగన్ రెడ్డి, నాయకులు వరికల శ్రీనివాస్,కిరణ్ నాయక్, పింగళి జోగిరెడ్డి, సతీష్,వెంకట్, అమర్ పటేల్, బత్తుల కిరణ్, శంకర్ రావు, పాశం నరేందర్, జగన్నాధం, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీ లో ఘనంగా కుంకుమర్చన పూజ.

**ముఖ్య అతిధిగా హాజరైన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి**





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :**వినాయక చవితిని పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ సాయి ఎంక్లవే కాలనీ నందు గణనాథుని ఏడవ రోజు పూజ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని గణపతి స్వామి ని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం సాయికళ రాజేష్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ప్రారంభించి, భక్తులకు వితరణ చేశారు.ఈ కార్యక్రమం లొ కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్దలు, మహిళలు తదితరులు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదలు స్వీకరించారు..

# పవనిజం సేవా సమితి-

**వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో**
**ఈతకోటలో ఘనంగా నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.**
**స్థానిక గ్రామ పంచాయతీ వీధిలోని కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద కేక్ కటింగ్ నిర్వహించి పాలాభిషేకం చేసిన వీర మహిళలు. కూటమి నాయకులు.పెద్దలు. యువకులు. అభిమానులు.**
**పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు.**
**సేవా కార్యక్రమాలు చేపట్టిన అభిమానులు.**






**నమస్తే హైదరాబాద్ :** రావులపాలెం. ఘనంగా నిర్వహించిన జననేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు. ఎన్డియే కూటమి నేత. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు భరతమాత సేవలో ముందుకు సాగుతు సమాజంలో మార్పు కోసం పరితపిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు. జనసేన పార్టీ అధినేత, ప్రకృతి ప్రేమికుడు. పర్యావరణ పరిరక్షకుడు,ఎన్డియే కూటమి నేత.ప్రజా నాయకుడు కొణిదల పవన్ కళ్యాణ్
జన్మదినాన్ని పురస్కరించుకుని బర్తడే వేడుకలను
మంగళవారం నాడు పవనిజం సేవా సమితి –వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రజా సేవకుడు. యూత్ సర్కిల్ అధ్యక్షుడు గంద్రోతు దుర్గాసురేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ రామాలయంలో పలు ఆలయాల్లో పవన్ కళ్యాణ్ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా క్షేమంగా వర్ధిలుతూ గుండెల నిండా దేశభక్తిని నింపుకున్న ఆయన భరతమాత సేవలో ప్రజాసేవలో ముందుకు సాగాలని దేవత మూర్తులను పూజించి వేడుకున్నారు స్థానిక పంచాయతీ వీధిలోని కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన పవన్ చిత్రపటానికి జనసేన పార్టీ ఎంపిటిసి సభ్యురాలు. వీర మహిళా బొరుసు సీతారత్నం. బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంద్రోతు వీరగోవిందరావు. మహిళలు. అభిమానులు యువకులు పాలాభిషేకం నిర్వహించారు అనంతరం వీరమహిళలు నరాలశెట్టి అరుణ.గంద్రోతు దుర్గాదేవి కూటమి నాయకులు గ్రామ పెద్దలు పవన్ కళ్యాణ్ అభిమానులు చేతులు మీదుగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు చిన్నారులకు యువకులకు పెద్దలకు చాకెలెట్స్ బిస్కెట్లు అందజేసి పలువురు అభిమానులు సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గుబ్బల రామ్మోహన్ రావు (రాము).సలాది ప్రకాష్. జనిపిరెడ్డి చిన్నా.కర్రి వెంకయ్య.గంద్రోతు నాగేశ్వరరావు. నరాలశెట్టి రామకృష్ణ.మద్దింశెట్టి రామకృష్ణ. గంద్రోతు సత్యనారాయణ. కర్రి అయ్యప్ప. మోటూరి శ్రీనివాస్.చింతపల్లి రాముడు.గంద్రోతు పెద సత్యనారాయణ.
నాగిరెడ్డి శ్రీను. దామోదర్ హరీష్. పురం శ్రీను.కర్రి వెంకట రమణ.గంద్రోతు భాను. తిరుమలశెట్టి దుర్గాప్రసాద్. జనిపిరెడ్డి నారాయణ.గంద్రోతు సత్యనారాయణ.నరాలశెట్టి ఫణి కుమార్.మోటూరి రాంబాబు. యర్రంశెట్టి శ్యామెల్.ఏపుగంటి వెంకటేష్.మునికోటి వంశీ.గంద్రోతు తరుణ్.జనిపిరెడ్డి మణికంఠ.ఎలుబోలు ప్రసాద్. బెండా మహేష్.దంగేటి ఈశ్వర్. అశోక్.గంద్రోతు పుణ్యవతి. గంద్రోతు రత్నం. అభిమానులు. కూటమి నాయకులు. మహిళలు తదితరులు. పాల్గొన్నారు.

# ఆగడాలపై చర్యలు తీసుకోవాలి!




**నమస్తే హైదరాబాద్ :**, కలెక్టర్ కార్యాలయం వద్ద జర్నలిస్ట్ ముసుగులో వేధింపులకు గురిచేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న నాగార్జున రెడ్డి పై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పలువురు ఆందోళనకు దిగారు. నాగార్జున రెడ్డి తమపై అక్రమంగా పిటిషన్లు పెడుతూ డబ్బులు దండుకుంటున్నారని వారు వాపోయారు. అధికారులు కూడా విచారణ చేయకుండా అతని పిటిషన్లపై స్పందించడం సరికాదని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన నరగళ్ళ హరీష్ ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జున చెరలో ఎంతోమంది బాధితులు చిక్కుకున్నారని వారికి తక్ష న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు నాగార్జున రెడ్డి పై విచారణ జరపకపోతే తమ సమస్యను నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్తామని హరీష్ స్పష్టం చేశారు. ఇసుక దగ్గర నుండి మొదలుకొని రియల్ ఎస్టేట్, చివరికి ఆడవాళ్ళని సైతం వదటం లేదని ఆయన ఆరోపించారు. నాగార్జున రెడ్డి పై వెంటనే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకట మురళికి ఫిర్యాదు చేసినట్లు హరీష్ తెలియ చేశారు. కలెక్టర్ కూడా తమ యందు దయవుంచి నాగార్జున రెడ్డి నుంచి చీరాల ప్రజలను రక్షించాలని కోరారు.

# ఎరువులు బ్లాక్ లో అమ్మితే కఠిన చర్యలు!



**నమస్తే హైదరాబాద్ :** మేదరమెట్లలో పలు ఎరువులు పురుగుల మందుల దుకాణాలను మంగళవారం సిఐ మల్లికార్జునరావు, ఎస్సై సురేష్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలలో రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలని నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని మల్లికార్జునరావు దుకాణ యజమానులకు సూచించారు. ఎరువులను బ్లాక్ లో తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎరువులు కొరత లేకుండా చూడవలసిన బాధ్యత యజమానులదేనని సీఐ మల్లికార్జున రావు స్పష్టం చేశారు.

# ఎస్ పి డి ఆదేశాల మేరకు సమగ్ర శిక్ష అభియాన్ ప్రోగ్రామ్




**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా,దుర్గి మోడల్ స్కూల్లో జూనియర్ కాలేజ్ విద్యార్థిని,విద్యార్థులను, ఇండస్ట్రియల్ విజిట్ ప్రోగ్రామ్ ను సమగ్ర శిక్ష అభియాన్ ఎస్.పి.డి యొక్క ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది.ఈ ప్రోగ్రాం నందు సీనియర్,జూనియర్,ఎంపీసీ విద్యార్థులు పి.ఏడుకొండలు,ఐ.టి.ఎస్ ఉపాధ్యాయులు,50 మంది విద్యార్థులు,నలుగురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులు మాచర్ల లోనే న్యూటన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ను సందర్శించడం జరిగింది.ఐటి విభాగానికి చెందిన విభాగ అధిపతి విద్యార్థులకు ఐటి విభాగానికి చెందిన అంశాలన్నీ చాలా క్లుప్తంగా వివరించడం జరిగింది. విద్యార్థులందరూ అన్ని అంశాలను అవగతం చేసుకున్నారని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్.మూజిబుర్ రెహమాన్ ఒక ప్రకటనలో తెలిపినారు.

# వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :**.గిద్దలూరు నియోజకవర్గం అర్ధవీడు నాగులవరం గ్రామ పంచాయతీలో నియోజకవర్గం స్థాయి వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం ఈరోజు జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు వైసిపి ఇంచార్జ్, మాజీ ఎంఎల్ఏ కె.పి.నాగార్జున రెడ్డి, ఆరు మండలాల ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కన్వీనర్లు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు....

# సినిమా



## 800 చీరలు.. 50 కిలోల నగలు.. 9 సూట్‌కేసులతో బిగ్ బాస్ హౌస్‌లోకి.

ప్రస్తుతం బిగ్ బాస్ సీజన్ నడుస్తోంది. త్వరలోనే తెలుగు లోనూ సీజన్ 9 ప్రారంభం కానుంది. అలాగే తమిళ్, కన్నడ బిగ్ బాస్ షోలు కూడా మరికొన్ని రోజుల్లో షురూ కానున్నాయి. ఇక ఇప్పటికే మలయాళం, హిందీ భాషల్లో బిగ్ బాస్ షో రంజుగా సాగుతోంది. ముఖ్యంగా సల్మాన్ ఖాన్ హోస్ట్ గా వ్యవహరిస్తోన్న బిగ్ బాస్ సీజన్ 19 హోరా హోరీగా సాగుతోంది. ఎప్పటిలాగే కంటెస్టెంట్స్ మధ్య గొడవలు, అరుపులు, కేకలతో హౌస్ దద్దరిల్లిపోతుంది. టాస్కుల్లో ఒకరిపై మరొకరు తమ ఆధిపత్యాన్ని చాటుకునేందుకు కంటెస్టెంట్స్ తహతహలాడుతున్నారు. అయితే ఇవన్నిటిని పక్కన పెట్టి ఒక అందాల తార మాత్రం తన రాయల్ లుక్ తో హౌస్ లో హైలెట్ అవుతోంది. ఆవిడే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, ప్రముఖ ఎంటర్‌ప్రెన్యూర్ తాన్య మిట్టల్. బిగ్ బాస్ హిందీ సీజన్ 19 కంటెస్టెంట్స్ లో ఒకరన ఆమె బిగ్‌బాస్ హౌస్‌కి ఏకంగా 800 చీరలు తీసుకెళ్లింది. అంతే కాదు, 50 కిలోల నగలను సైతం పట్టుకెళ్లిందట! ఇంత ఆర్భాటం ఎందుకన్న ప్రశ్నకు.. 'నా లగ్జరీలను నేనెందుకు వదిలేసుకోవాలి? నా చీరలు, నగలు అన్నీ నాతోపాటే తీసుకెళ్తాను. హౌస్ లో రోజుకు మూడు చీరలైనా కట్టుకోవాలని నిర్ణయించుకున్నాను' అని హౌస్ లోకి రాక ముందే ముందే చెప్పింది. వీటితో పాటు తన వెండి వస్తువులను కూడా బిగ్ బాస్ హౌస్ లోకి తీసుకెళ్లిందీ అందాల తార.తాన్యామిట్టల్ విషయానికి వస్తే.. మధ్యప్రదేశ్ లోన గ్వాలియర్ లో పుట్టి పెరిగింది. కేవలం 19 ఏళ్ల వయసులో రూ. 500తో 'హ్యాండ్‌మేడ్ లవ్ బై తాన్య' పేరిట హ్యాండ్‌బ్యాగ్, నగల బిజినెస్ ప్రారంభించింది. బాగా డబ్బులు రావడంతో ఇందులో చీరలు అమ్మడం కూడా ప్రారంభించింది. 2018లో మిస్ ఆసియా టూరిజం యూనివర్స్ టైటిల్ గెలిచిన తాన్యా మిట్టల్ కు ఇన్‌స్టాగ్రామ్‌లో 2.5 మిలియన్ ఫాలోవర్లు ఉన్నారు. బిజినెస్, యాడ్స్ ద్వారా ఈ బ్యూటీ నెలకు సుమారు రూ.6 లక్షలకు పైగానే సంపాదిస్తోంది.గతంలో మహా కుంభ్‌మేళా సమయంలో జరిగిన తొక్కిసలాటపై ఆమె ఒక వీడియో పోస్ట్ చేసింది తాన్య. ఆ వీడియోలో ఆమె తన అనుభవాలను, ఆ ఘటనలో బాధితులకు ఎలా సహాయం చేశారో వివరించింది. ఈ ఎమోషనల్ వీడియో వైరల్ కావడంతో ఈ బిగ్ బాస బ్యూటీకి దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. ఇప్పుడు అదే క్రేజ్ తో హౌస్ లోకి అడుగు పెట్టింది.





## రాత్రి గ్లాసుడు నీళ్లలో అంజీర్‌లను నానబెట్టి.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తిన్నారంటే..?

బాదం, వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదన్న సంగతి అందరికీ తెలిసిందే. కానీ కొంతమంది ఈ ఆరోగ్యకరమైన డ్రై ఫ్రూట్స్ జాబితాలో అంజీర్‌లను చేర్చడానికి పెద్దగా ఇష్టపడరు. కానీ ఈ అంజీర్ పండ్లు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందించడమే కాకుండా పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. వాటిలో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి. అందుకే అంజీర్‌లను ఏ విధంగానైనా తినవచ్చు. కానీ ఆయుర్వేదం, పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వాటిని రాత్రిపూట నీటిలో నానబెట్టి, ఉదయం ఖాళీ కడుపుతో తినడం వల్ల నిర్దిష్ట ప్రయోజనాలు లభిస్తాయి. ఎండుద్రాక్షల మాదిరిగానే వీటిని కూడా నీళ్లలో నానబెట్టి తీసుకోవడం వల్ల కొన్ని రోజుల్లోనే మీ ఆరోగ్యంలో గణనీయమైన మార్పు కనిపిస్తుంది. కాబట్టి వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ

అంజీర్ పండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అంజీర్ పండ్లలో క్లోరోజెనిక్ ఆమ్లం కూడా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందని అనేక అధ్యయనాలు నిరూపించాయి. అంతేకాకుండా నానబెట్టిన అంజీర్ పండ్లను తీసుకోవడం వల్ల టైప్-2 డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.

మలబద్ధకాన్ని తగ్గించడంలో ప్రభావం

అంజీర్ పండ్లలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అందుకే పేగు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అంజీర్ పండ్లను తినాలని ఆరోగ్య నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. మలబద్ధకంతో బాధపడుతున్న రోగులు నానబెట్టిన అంజీర్ పండ్లను తినడం వల్ల ఎంతో ప్రయోజనం పొందుతారు.బరువు తగ్గుదల

ఈ రోజుల్లో చాలా మంది బరువు పెరగడం గురించి ఎక్కువగా ఆందోళన చెందుతున్నారు. దీంతో బరువు తగ్గడానికి జిమ్‌కు వెళ్లడం నుంచి డైట్ పాటించడం వరకు వివిధ మార్గాలను ప్రయత్నిస్తున్నారు. కానీ వీటికి బదులుగా ఖాళీ కడుపుతో నానబెట్టిన అంజీర్ పండ్లను తినడం వల్ల ఈ సమస్య సులభంగా పరిష్కరించబడుతుంది.

ఎముకలను బలం

అంజీర్ పండ్లలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఈ అంజీర్ పండ్ల వినియోగం ఎముకలను ఆరోగ్యంగా, బలంగా ఉంచడంలో సహాయపడుతుంది. అంజీర్ పండ్లు ఎముకలను బలోపేతం చేయడంలో పాలు మాదిరి ప్రయోజనకరంగా ఉంటాయి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన అంజీర్ పండ్లను తినడం వల్ల ఎముకలు బలపడతాయి.

రక్తపోటు నియంత్రణ

అంజీర్ పండ్లలో మంచి మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అదనంగా వాటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.



## అచ్చం అమ్మమ్మ చేతి వంట మాదిరి..

పెరుగుతో తయారు చేసిన వెన్నతో నెయ్యి మాత్రమేకాకుండా రుచికరమైన వంటకాలు తయారు చేయడానికి కూడా ఉపయోగించబడుతుంది. దీనిని సరిగ్గా నిల్వ చేయకపోతే త్వరగా చెడిపోతుంది. నెయ్యి నాణ్యత కూడా ప్రభావితమవుతుంది. వెన్నను ఎంతకాలం నిల్వ చేయడానికి అనుకూలంగా ఉంటుంది? ఎన్ని రోజులు ఫ్రిజ్‌లో భద్రంగా నిల్వ ఉంచవచ్చో? అసలు వెన్నను నిల్వ చేసే పద్ధతి ఏమిటో? చాలా మందికి తెలియదు. ఆ వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..

ప్రతిరోజూ పెరుగు చేశాక.. పైన ఉండే క్రీమ్‌ను గాలి చొరబడని కంటైనర్‌లో సేకరించి ఫ్రిజ్‌లో నిల్వ చేయవచ్చు. సాధారణంగా ఈ క్రీమ్‌ను 7 నుంచి 10 రోజుల వరకు ఫ్రిజ్‌లో భద్రంగా ఉంచవచ్చు. ఇంత కంటే ఎక్కువసేపు ఉంచితే అది పుల్లగా మారడం ప్రారంభమవుతుంది. కొన్నిసార్లు వాసన రావడం కూడా ప్రారంభమవుతుంది. నెయ్యి రుచి, వాసన బాగా ఉండాలంటే, వారంలోపు నిల్వ చేసిన క్రీమ్‌ను ప్రాసెస్ చేసి, దాని నుండి వెన్నను తీసి, నెయ్యి తయారు చేసుకోవచ్చు. వెన్న నిల్వ చేసేటప్పుడు గాలి చొరబడని పాత్రలోనే ఉంచాలి. మూత వదులుగా ఉంటే, ఫ్రిజ్‌లో ఉంచిన ఇతర వస్తువులు వాసన పీల్చుకుంటుంది. దీంతో నెయ్యి నాణ్యత ప్రభావితం అవుతుంది. అలాగే, వెన్నని ఎల్లప్పుడూ ఫ్రిజ్‌లోని అత్యంత చల్లని భాగంలో మాత్రమే నిల్వ ఉంచాలి. ఫ్రిజ్ డోర్ వద్ద మాత్రం ఉంచకూడదు. ఎందుకంటే తరచుగా తెరవడం, మూసివేయడం వల్ల ఉష్ణోగ్రత మారుతూ ఉంటుంది. దీంతో వెన్న త్వరగా చెడిపోతుంది.

వెన్నను ఎక్కువ రోజులు నిల్వ చేయాలనుకుంటే దానిని ఫ్రీజర్‌లో ఉంచవచ్చు. ఫ్రీజర్‌లో ఉంచిన క్రీమ్ దాదాపు 20-25 రోజుల వరకు నిల్వ ఉంటుంది.

## ఆసియాకప్ నుంచి సంజూ, కుల్దీప్ ఔట్.. ఆ ఇద్దరికీ ఛాన్స్ ఇవ్వనున్న సూర్య, గంభీర్..

భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత జట్టు ఆసియా కప్‌కు సిద్ధంగా ఉంది. ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. టీం ఇండియా త్వరలో యుఎఇకి వెళ్లనుంది. శుభ్‌మాన్ గిల్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు.ఆసియా కప్‌లో టీమిండియా సెప్టెంబర్ 10న యూఏఈతో తన మొదటి మ్యాచ్ ఆడాల్సి ఉంది. కానీ, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ సంజు శాంసన్, చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్‌లకు టోర్నమెంట్‌లో అవకాశం లభించడం కష్టం. కెప్టెన్ సూర్య ఇద్దరు ఆటగాళ్లకు ప్రత్యామ్నాయాలను కనుగొన్నాడు.

2025 ఆసియా కప్‌లో శాంసన్, కుల్దీప్ ఆడటం కష్టం..

చివరిసారిగా రోహిత్ శర్మ నాయకత్వంలో భారత జట్టు ఆసియా కప్ గెలిచింది. ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో, టీం ఇండియా మరోసారి టైటిల్‌ను కైవసం చేసుకుంటోంది. కానీ, ఓపెనర్, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ సంజు శాంసన్, చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్‌లకు ఈ జట్టు ప్లేయింగ్-11లో అవకాశం లభించడం కష్టం.సంజు శాంసన్ చాలా కాలంగా టీ20 జట్టులో ఉన్నాడు. కానీ, ఇప్పుడు అతనికి ప్లేయింగ్-11లో అవకాశం రావడం కష్టం. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత సంజు శాంసన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. కానీ ఆసియా కప్‌లో చోటు సంపాదించడం అతనికి కష్టంగా కనిపిస్తోంది.

ఈ ఆటగాళ్ల వల్ల సంజు, కుల్దీప్ లకు అవకాశం రాదా?

భారత జట్టులో భాగమైన సంజు శాంసన్, కుల్దీప్ యాదవ్‌లకు బౌలర్ వరుణ్ చక్రవర్తి, జట్టు వైస్ కెప్టెన్ శుభ్మాన్ గిల్ కారణంగా జట్టులో అవకాశం లభించడం కష్టంగా కనిపిస్తోంది. శుభ్మన్ గిల్ జట్టుకు వైస్ కెప్టెన్, ఓపెనింగ్ బ్యాటర్. ఇటువంటి పరిస్థితిలో,




సంజు శాంసన్ స్థానంలో అతనికి జట్టులో స్థానం లభించే అవకాశం ఉంది.

అదే సమయంలో, వరుణ్ చక్రవర్తి ఛాంపియన్స్ ట్రోఫీలో తన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. అతను మ్యాచ్ విన్నర్ అని నిరూపించుకున్నాడు. కుల్దీప్ యాదవ్ చాలాసార్లు చాలా ఖరీదైన బౌలర్ అని నిరూపించుకున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, అతని స్థానంలో వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇవ్వవచ్చు.

హర్షిత్ రాణా వల్ల శివం దూబేకి అవకాశం రాదా?

2025 ఆసియా కప్‌లో, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ హర్షిత్ రాణాకు ప్లేయింగ్-11లో అవకాశం ఇవ్వవచ్చు. ఇటువంటి పరిస్థితిలో, శివం దూబేను జట్టు నుంచి తొలగించవచ్చు. హార్దిక్ పాండ్యా జట్టులో ఆడటం ఖాయం. అదే సమయంలో, అక్షర్ పటేల్ కూడా ఆల్ రౌండర్‌గా జట్టులో అవకాశం పొందడం ఖాయం.

ఇలాంటి పరిస్థితిలో శివం దూబేను జట్టు నుంచి తొలగించే అవకాశం ఉంది. హార్దిక్, అక్షర్ పటేల్ లకు జట్టులో చోటు దక్కడం ఖాయం. 2025 ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. భారత జట్టు ప్రచారం సెప్టెంబర్ 10 నుంచి ప్రారంభమవుతుంది.

సెప్టెంబర్ 10న టీం ఇండియా తన తొలి మ్యాచ్‌ను యుఎఇతో ఆడాల్సి ఉంది. ఆ తర్వాత, సెప్టెంబర్ 14న టీమిండియా, పాకిస్తాన్ మధ్య బిగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌ను టోర్నమెంట్‌లో అత్యంత హై వోల్టేజ్ మ్యాచ్‌గా పిలుస్తారు. ఆ తర్వాత, టీం ఇండియా లీగ్‌లో తన చివరి మ్యాచ్‌ను ఓమన్‌తో ఆడాల్సి ఉంది. ఆసియా కప్‌నకు భారత జట్టు బలమైన పోటీదారుగా పరిగణిస్తున్నారు.

ఆసియా కప్ 2025 కోసం భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుబ్మాన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబె, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (కీపర్), జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్ (కీపర్), హర్షిత్ రాణా.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..